దైవభక్తిని అలవర్చుకోవాలి

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, ఆగస్టు 30 : సమాజంలోని ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణం, నాభిషిలా, నవగ్రహ ప్రతిష్ఠ జరిగిన సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే ఆల దర్శించుకుని పూజలు చేశారు. ఆమర వెంట శ్రీకాంత్ యాదవ్, నాయకులు బాల రాజు, సత్యంసాగర్, భాస్కర్‌రెడ్డి, యుగెంధర్‌రెడ్డి, రాజు, కోండల్ తదితరులు ఉన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే యెన్నంకు వినతి

మహబూబ్‌నగర్, ఆగస్టు 30: ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేసి రియల్‌ఎస్టేట్ రంగాన్ని బతికించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ అహ్మద్‌ఆలీ, హైదర్‌అలి, చందూయాదవ్, రవికిరణ్, ఇ.కిష్టయ్య, రామస్వామి, ప్రవీణ్‌కుమార్, హరిబాబు, ఆంజనేయులు, కిరణ్ కుమార్, టి.వెంకటేశ్‌గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఆగస్టు 30: విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక పోటీల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సూచించారు. తిదండి చినజీయర్‌స్వామి ఆదేశాలతో ప్రజ్ఞావికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో పట్టణానికి చెందిన హంసవాహిని స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం ఎమ్మెల్యే , డీఈవో అబ్దుల్ ఘని విద్యార్థులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్ సలీం, మాజీవంపీపీ సదాశివరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మమ్మ ఆలయంలో పూజలు

నారాయణపేట టౌన్, ఆగస్టు 30: మండలంలోని లోకపల్లి లక్ష్మమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి విశ్వజిత్‌రెడ్డి దంపతులు లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శివరాజ్ పటేల్,గురుప్రసాద్, మంజునాథ్, మల్లనగౌడ్, బసవన్న గౌడ్, నాగప్ప, అంజప్ప, అంబాదాస్, రఘుపతి రెడ్డి ఉన్నారు.

పోయినది

ఐడి కార్డు పోయినది

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ICICI బ్యాంక్ లిమిటెడ్ జారీ చేసిన ID కార్డు నెం. 2435429 కలిగి ఆంజనేయులు ములకలపల్లి యొక్క ఐడి కార్డు 20 ఆగస్టు, 2024న పోయినది మరియు/లేదా కనబడుటలేదు. ఎవరికైనా సదరు ఐడి కార్డు దొరికితే మేనేజర్ డెట్ సర్వీసెస్ & మేనేజ్‌మెంట్ గ్రూప్, ICICI బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్‌కు సదరు ఐడి కార్డును వాపసు చేయాల్సిందిగా కోరడమైనది. అందువలన, సదరు ఐడి కార్డు నెం. 2435429 కలిగిన ఏ అనధీకృత వ్యక్తికీ ఏ విధమైన చెల్లింపు చేయరాదని ఇందుమూలముగా ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క వినియోగదారులు అందరికీ తెలియజేయడమైనది. సదరు ఐడి కార్డు కలిగిన ఎవరైనా వ్యక్తికి ఎవరైనా చెల్లింపు చేసినట్లయితే అతని/ఆమె స్వంత వ్యయాలు, నష్టపూచీపై చేసినట్లవుతుందని తదుపరిగా నోటీసు ఇవ్వడమైనది మరియు ఏదైనా అట్టి చెల్లింపు కొరకు ICICI బ్యాంక్ కట్టుబడి ఉండదు మరియు/లేదా బాధ్యత వహించదు.
తేది: 31-08-2024, ప్రదేశం: హైదరాబాద్.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

దామరగిద్ద, ఆగస్టు 30: విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మండలంలోని ఉమ్లగిద్ద గ్రామానికి చెందిన మాల హన్మంతు తన పొలం దగ్గర గురువారం సాయంత్రం కట్టేసి రోజులాగే ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం వెళ్లి చూడగా మోటరు కోసం కనెక్షన్ చేసిన విదుత్‌వైర్ తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందిందని రైతు తెలిపారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	DESCRIPTION	MODEL
1.	TSO6UA- 4681	MAHINDRA 475 DI	2015
2.	TS01UB- 4599	EICHER PRO 1110 FBT	2015
3.	TS32B - 8369	MAHINDRA 475 DI	2018
4.	TS32D -0274	SWARAJ 843 XM	2019

పై వాహనములు తేదీ: 03-09-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Opp: Susrutha Peoples Hospital, Newtown, Mahabubnagar - 509001.
Cell No.9849981330

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్, భగీరథ కాలనీ, E/F, 200 చ.గ.ల ప్లాటు అమ్మబడును, కంపౌండ్ వాల్, గేటు కలదు, క్లియర్ టైటిల్ సంప్రదించండి సెల్: 6301465612
NT-MBNR

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి|| 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రాజాపూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ధరణి కేసులు పరిష్కరించాలి

బాలానగర్, ఆగస్టు 30 : రాజాపూర్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్‌కు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని తాసీల్దారు విద్యాసాగర్‌రెడ్డికి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్లజాబితా తయారీని పరిశీలించారు. ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. గ్రామాల్లో మురుగునీరు నిలిచిన ప్రాంతాల్లో దోమల నివారణ మందులు చల్లించాలని మండల వైద్యాధికారి మధుసూదన్‌రావును ఆదేశించారు.

జడ్చర్ల ఏరియా దవాఖాన తనిఖీ

జడ్చర్ల, ఆగస్టు 30: జడ్చర్లలోని 100 పడకల ఏరియా దవాఖానను శుక్రవారం కలెక్టర్ విజయేందిరబోయి తనిఖీ చేశారు. డయాలసిస్, మహిళలు, పురుషుల క్యాజువాలిటీ వార్డు, చిన్నపిల్లల విభాగాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. అదేవిధంగా ఓపీ విభాగాన్ని సందర్శించారు. శుక్రవారం ఎంతమంది చికిత్స కోసం వచ్చారని సూపరింటెండెంట్ చంద్రకళను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని వైద్యులకు సూచించారు.



బాలానగర్‌లో ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

శాంతి భద్రతలను పరిరక్షించాలి

దేవరకద్ర పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటిన ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

దేవరకద్ర, ఆగస్టు 30 : గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్పీ డి. జానకి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం దేవరకద్ర పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పకుండా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని పెద్దగోప్లాపూర్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతుండటంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సైకు విచారించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రామకృష్ణ, ఎస్సై నాగన్న ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, ఆగస్టు 30 : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ డి.జానకి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్‌స్టేషన్‌లో మొక్కలను నాటారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. క్రైంరేట్ వివరాలను తెలుసుకొని ఎలాంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని ఆరా తీశారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలని ఎస్సీ సూచించారు. కార్యక్రమంలో భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై శ్రీనివాసులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

పేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, ఆగస్టు 30: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మండపం ఏర్పాటుకు పోలీస్ ప్రొటోకాల్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అనుమతులు జారీ చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, షాట్ సర్క్యూట్ జరుగకుండా నాణ్యత గల వైర్లను వాడాలన్నారు. తక్కువ శబ్దం గల స్పీకర్లను వాడాలని, డీజేలు ఏర్పాటు చేయరాదని చెప్పారు. మండపంలో 24గంటలు ఒక వలంటీర్ ఉండేలాచర్యలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మరాదని, ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు, శివశంకర్, చంద్రశేఖర్, రాంలాల్, ఎస్సైలు పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

సుప్రీం తీర్పును తప్పపట్టడం సరికాదు

ధన్వాడ, ఆగస్టు 30: ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను తప్పుబట్టడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవితకు బెయిల్ వస్తే రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చిల్లర విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు.

సిద్ధలింగ మహాస్వామికి సత్కారం

మాగనూరు, ఆగస్టు 30: మండలంలోని నేరడగం గ్రామ పచ్చిమాద్రి విరక్త మఠం శ్రీ పంచమసిద్ధ లింగ మహాస్వామిని 34వ జన్మదిన సందర్భంగా కర్ణాటక రాష్ట్రం గుర్మిత్కల్ తాలూకా శాసనసభ్యుడు కందుకూరి శరణగౌడ్ శుక్రవారం దర్శించుకున్నారు. శాలువా, పూలమాలలు, పండ్లతో సన్మానించారు. కార్యక్రమంలో శివరాజ్ పటేల్,గురుప్రసాద్, మంజునాథ్, మల్లనగౌడ్, బసవన్న గౌడ్, నాగప్ప, అంజప్ప, అంబాదాస్, రఘుపతి రెడ్డి ఉన్నారు.

ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా రామకృష్ణ గౌడ్

మహబూబ్‌నగర్, ఆగస్టు 30: మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా న్యాయవాదిగా రామకృష్ణగౌడ్ నియాయకమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ బస్సుభవన్ కార్యాలయం నుంచి వైస్‌చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం నుంచి సీనియర్ న్యాయాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 19న ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రామకృష్ణ గౌడ్ ఈ పదవిలో ఏడాది పాటు కొనసాగనున్నారు.

రాష్ట్రస్థాయికి క్రీడాకారుల ఎంపిక

టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మక్తల్, ఆగస్టు 30: రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు పది మంది క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దీపా అన్నారు. శుక్రవారం ఉదయం మక్తల్ సాయిజ్యోతి పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో నిర్వహించగా, జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు పోటీలకు హాజరయ్యారని, పదిమందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామని తెలిపారు. సెప్టెంబర్ 1నుంచి 3వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా తొర్రూర్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నారని చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు గోపాలం క్రీడాకారులు పాల్గొన్నారు.

దోపిడీ దొంగలపై అప్రమత్తంగా ఉండాలి

ఊట్కూర్, ఆగస్టు 30: గ్రామాల్లో దోపిడీ దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ కూడలిలో పోలీస్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లకు తాళాలు వేసి గ్రామాలకు వెళ్లే సమయంలో ఇంట్లో విలువైన ఆభరణాలు పెట్టి వెళ్లరాదని సూచించారు. భద్రత కోసం వ్యక్తిగతంగా ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఫాతిమా కళాశాలను కూల్చే దమ్ముందా?

మరికల్, ఆగస్టు 30: రైతులను, పేదలను మభ్య పెట్టడానికే హైడ్రా డ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్నదని బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. పాతబస్తీలో ఉన్న ఫాతిమా మెడికల్ కళాశాలను కూల్చే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ, రైతుభరోసా రైతులకు అందించడం చేతకాక, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పేదల ఇండ్లు అర్ధరాత్రి కూల్చుతున్నారని విమర్శించారు.

విశ్వగురు బసవేశ్వరుడిని ఆదర్శంగా తీసుకోవాలి

బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఎమ్మెల్యే శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మక్తల్, ఆగస్టు 30: విశ్వ గురువు మహాత్మా బసవేశ్వర అశ్వరుడాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ దండు క్రాస్ రోడ్డువద్ద ఏర్పాటు చేసిన విశ్వగు రు మహాత్మ శ్రీ బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గంలోని నేరడగం పక్షమాద్రి సంస్థాన విరక్తి మఠం పీఠాధిపతి శ్రీ పంచమసిద్ద లింగ మహాస్వామితో కలిసి శుక్రవారం బసవేశ్వర విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం మినీ ట్యాంక్‌బండ్ వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం

మక్తల్, ఆగస్టు 30: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం ఉదయం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నూతన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మక్తల్‌కు జూనియర్ సివిల్, మున్సిప్ కోర్టు మంజూరైనందువల్ల భవనాలు లేక కోర్టు ఏర్పాటు చేయలేకపోతున్నామని న్యాయశాఖ అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని కోర్టు నిర్వహణకు అప్పగించానని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న పంచాయతీరాజ్ అతిథిగృహంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి ఉన్నారు.

కౌన్సిలర్‌కు సన్మానం

ఊట్కూర్, ఆగస్టు 30: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన కమ్మరి నర్సింహను శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా, పూలమాలతో సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన నర్సింహ కొంతకాలంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో స్థిరపడి గతఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కాగా, ప్రత్యర్థి సమర్పించిన తప్పుడు ధ్రువపత్రాలపై సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించడంతో ఇటీవల కోర్టు నర్సింహను కౌన్సిలర్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శివరామరాజు, పాల్గొన్నారు.

చాగంటి ప్రవచనంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జడ్చర్ల, ఆగస్టు 30: జడ్చర్లలో బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు ప్రసంగిస్తూ మానవ శరీరాన్ని తయారు చేసిన వాడు భగవంతుడని, తల్లిదండ్రులు అంటేనే భగవంతుడు అన్నారు. ప్రతినిత్యం ఉదయాన నిద్రలేచిన వెంటనే భగవంతుని నామస్మరణ చేసుకోవాలని సూచించారు. ఈశ్వరునికి కృతజ్ఞతనే పూజ, భారతదేశం ఒక పూజా మందిరం అన్నారు. మనస్సు పెట్టి పూజిస్తే భగవంతుని అనుగ్రహం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీతనాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, బాదేపల్లి శంకర్‌బాబు, రవిశంకర్, అయ్యన్న, అశోక్‌యాదవ్, నిత్యానందం, కాల్వ రాంరెడ్డి, రవీందర్, గోపాలకృష్ణ, మంచన విఠలయ్య, మనోహర్, వేణుగోపాల్, కుమారస్వామి, దత్తు, జనార్దన్‌రెడ్డి, మహేశ్వర్, పద్మలీల, శివరేఖ తదితరులు ఉన్నారు.



ప్రసంగిస్తున్న డాక్టర్.చాగంటి కోటేశ్వరరావు

సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం

జడ్చర్ల, ఆగస్టు 30: జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో సబ్ డివిజన్ భవనాన్ని నిర్మించినట్లు ఈఈ నరేందర్‌రెడ్డి తెలిపారు. డీఈఈ విజయశేఖర్, బిజినపల్లి డీఈఈ జవహర్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

జడ్చర్ల, ఆగస్టు 30: జడ్చర్ల చైతన్యనగర్‌లోని బంగారు మైసమ్మ బోనాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చైతన్యనగర్‌తో పాటు, చుట్టుపక్కల కాలనీలకు చెందిన మహిళలు, యువతులు బంగారు మైసమ్మకు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి, మొక్కులు చెల్లించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రశేఖర్, కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, ఆగస్టు 30: మండలంలోని ఉడిత్యాలలో శుక్రవారం పోచమ్మబోనాలు నిర్వహించారు. మహిళలు, యువతులు బోనాల సందర్భంగా ఇండ్ల ముంగిళ్లను ముగ్గులు, మామిడిఆకుల తోరణాలతో అలంకరించారు. బోనాలతో ఊరేగింపుగా గ్రామదేవత ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఆగస్టు 30 : మండలంలోని హాజిల్లాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ దేవత పోచమ్మతల్లి బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యంతో మొక్కులు చెల్లించుకున్నారు.



మైసమ్మను దర్శించుకుంటున్న మాజీఎమ్మెల్యే ఎర్రశేఖర్

శివాలయ ముఖద్వారానికి భూమిపూజ

మరికల్, ఆగస్టు 30: మండల కేంద్రంలోని పాతకుర్వగేరిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ ముఖద్వారానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బస్వరాజ్, వీరన్న, శివకుమార్, బుచ్చప్ప, సోమనాథ్, బసంత్, అయ్యప్ప, నీలకంఠం, తిమ్మయ్య పాల్గొన్నారు.

అనుమతి లేని వైద్యకేంద్రం సీజ్

అనుమతి లేకుండా వైద్యం అందిస్తున్న ఇంటిని సీజ్ చేసిన డీఎంహెచ్‌వో పద్మ

మహబూబ్‌నగర్, ఆగస్టు 30: ఎలాంటి అనుమతి లేకుండా జిల్లా కేంద్రంలోని ఓ ఇంట్లో ఇష్టారీతిన వైద్యం అందిస్తున్న కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గంధం పద్మ ఆకస్మికంగా తనిఖీ చేసి, వెంటనే సీజ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హబీబ్‌నగర్‌లోని ఒక ఇంట్లో ఎలాంటి అనుమతి లేకుండా రెండు పడకలు వేసి, ఎలాంటి పరిశుభ్రత, గాలి వెలుతురు లేకుండా వైద్యం చేస్తూ ఇంజెక్షన్లు ఇంకా ఇతరత్రా పరికరాలు పెట్టి వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. సాధిక్‌అనే వ్యక్తి తన ఇంట్లోనే ఎలాంటి బోర్డు లేకుండా, అనుమతి లేకుండా వైద్యం చేస్తున్నారని ఫిర్యాదు మేరకు పరిశీలించారు. వెంటనే సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా మాస్ మీడియా అధికారి మంజుల, అర్చన. సీఐ అప్పయ్యతో కలిసి సీజ్ చేయడమే కాకుండా నోటీసులు కూడా ఇచ్చినట్లు తెలిపారు.

క్యాతన్‌పల్లిలో నీటి ఎద్దడి

నీరు రాని బోర్లు

దామరగిద్ద, ఆగస్టు 30: మండలంలోని క్యాతన్‌పల్లి గ్రామంలో తాగు నీటి సమస్య తీవ్రమైంది. మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడడంతో మూడ్రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీనికితోడు గ్రామంలోని బోర్లు కూడా పనిచేయడం లేదు. దీంతో గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

బహుమతి అందజేస్తున్న డీఈవో అబ్దుల్ ఘని

నారాయణపేట టౌన్, ఆగస్టు 30: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో